RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 05 గురువారం సంపుటి : 29 సంచిక : 127



## సూపర్ సిక్స్ తో జనానికి వెన్నుపోటు

- ఇదీ బాబు నైజం
- మాజీ ఎమ్మెల్యే కె పి నాగార్జున రెడ్డి

2లో

### నమ్మిన వారిని మోసం చేయడమే

# బాబు లక్ష్యం

– ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(జూన్ 4): నమ్మిన వారిని, నమ్ముకున్న వారిని నట్టేట ముంచడం,మోసం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపు మేరకు బుధవారం నియోజకవర్గ కేంద్రంలో వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 5 మండలాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు,నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాటిపర్తి మాట్లాడుతూ పురాణాలలో ఒక ముని ఒకరికి నిజం మాట్లాడితే తల వెయ్యి వక్కలవుతుందని శాపం ఇచ్చారని అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజల ఆశలతో ఆటలాడుకుంటున్నారని విమర్శించారు.నాయకుడికి ఉండవలసింది నైతికత అని ఒక మాట ఇచ్చామంటే మాటపై నిలబడాలని అది ఆయనకు లేదన్నారు. ఆయన జీవితం మొత్తం వెన్నుపోటులతోనే నడుస్తుందంటూ ఘాటుగా విమర్శించారు. రాజకీయాల్లోకి రాకముందు కాంగ్రెస్ లో ఉన్న సమయంలో పిల్లనిచ్చిన మామ పైననే పోటీ చేస్తానంటూ ప్రగల్భాలు పలికారని, ఎన్టీఆర్ మరణానికి కారణమయ్యారన్నారు. ఆయన జీవితంలో ఏనాడు సొంతంగా పోటీ చేయడని, పలు పార్టీలతో కుమ్మక్కై అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తాడన్నారు. వేతనాలు పెంచమంటే, గుర్రాలతో

2లో



తొక్కించాడని, కరెంటు చార్జీలు తగ్గించమంటే కాల్పులు చేపట్టాడని గుర్తు చేశారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో రెండు పార్టీలతో పొత్తు పెట్టుకుని అడ్డగోలు హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. నాడు జగనన్న సంక్షేమ ఫలాలను అమలు చేస్తుంటే, రాష్ట్ర మరో శ్రీలంక అవుతుందంటూ ప్రజలలో ద్వేషం రగిలించారన్నారు. అడ్డగోలుగా అలవి కానీ ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చినప్పుడు రాని ఆలోచన ఇప్పుడు వచ్చిందన్నారు..

## పురోగతి లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్4):పురోగతి లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్

2లో

## సూపర్ సిక్స్ అమలు చేసేది ఉందా లేదా చంద్రబాబు..?




2లో

Beside Kamala grand
Main bazar markapuram
శ్రీలక్ష్మి డ్రెస్సెస్ వారి నూతన ప్రారంభోత్సవ ఆహ్వానం
తేది : 06.06.2025

## సూపర్ సిక్స్ తో జనానికి వెన్ను పోటు

**మొదటి పేజీ తరువాయి ....**

అగ్ని న్యూస్,గిద్దలూరు (జూన్ 4): సూపర్ సిక్స్ అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను వెన్నుపోటు పొడిచారు అని మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గం లోని బేస్తవారిపేట లో బుధవారం బస్టాండ్ దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సంవత్సరం రోజులుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన వాగ్దానాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని నిరసిస్తూ జనం రోడ్డు ఎక్కారని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పురోగతి లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి ....**

తమీమ్ అన్సారియా,హౌసింగ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం మార్కాపురం పరిధిలోని ఇడుపూరు 1 హౌసింగ్ కాలనీని ఆమె సందర్శించి ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఇడుపూరు 1 హౌసింగ్ లేఅవుట్ లో 2310 ఇల్లు మంజూరు కాగా ఇప్పటివరకు 154 ఇల్లు పూర్తికావడం జరిగిందని, రూఫ్ స్థాయి లో 37, రూఫ్ కాస్ట్ స్థాయిలోకి 430, బి ఎల్ స్థాయిలో 519 ఇళ్ల నిర్మాణాలు పురోగతి లో ఉన్నాయని హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ. 1. 80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీల గృహనిర్మాణానికి అధనంగా రూ. 50 వేలు, ఎస్టీల గృహనిర్మాణానికి రూ. 75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తున్న నేపథ్యంలో ఈ విషయంపై గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు రూఫ్ స్థాయి, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించి త్వరగా సంబంధిత ఇల్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేజి కన్వర్షన్ పై రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ఇళ్ళ నిర్మాణాల పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, మార్కాపురం మున్సిపల్ కమీషనర్ నారాయణ రావు, తహసీల్దార్ చిరంజీవి, సచివాలయం సిబ్బంది,తదితరులు ఉన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## నమ్మిన వారిని మోసం చేయడమే బాబు లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి ....**

ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే భయం వేస్తుందని సంపదలు సృష్టించాలంటూ చెప్పడం రాష్ట్ర ప్రజల ద్వారా మరోమారు వెన్నుపోటు పొడవడం కాదా అంటూ ఆయన ప్రశ్నించారు. వెన్ను పోటుకు కేరాఫ్ అడ్రస్ గా ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుస్తాడన్నారు.నాడు ఎన్నికల సమయంలో జనసేన అధినేత ప్రభుత్వంలో తప్పులు జరిగితే ఎవరైనా ఎదిరిస్తామని చెప్పిన ఆయన ప్రస్తుతం ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి ప్రశ్నించడానికి ప్రశ్నలు మరిచినట్లు ఎద్దేవా చేశారు... రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలన, అరాచక కార్యక్రమాలు డిప్యూటీ సీఎంకు తెలియలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. సూపర్ సిక్స్ అంటూ అలవికాని హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీ నైనా సక్రమంగా అమలు చేశారా అంటూ ఆయన అన్నారు. పింఛన్లను పెంచుతున్నామంటూ చెప్పి గతంలో అవినీతి జరిగిందంటూ లక్షల పింఛన్లను తొలగించిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిన విషయమే అన్నారు. గెలిచినా వెంటనే అమ్మకు వందనం ఏర్పాటు చేస్తామంటూ చెప్పిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, అధికారం చేపట్టి రెండో సంవత్సరం గడుస్తున్నా దాని జాడే లేదన్నారు. రైతులకు న్యాయం కలగానే మిగిలిందన్నారు. విద్యుత్ ఛార్జీలను విచ్చలవిడిగా పెంచేసి ప్రజలను మోసం చేసిన ఘనత బాబు అండ్ కో కు మాత్రమే దక్కుతుందన్నారు. గతంలో 500 ఉన్న విద్యుత్ ఛార్జీలు,రెండు మూడు వేలు అవుతున్నాయంటే అందుకు కారణం కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు అన్నారు..అవి ఎక్కడో మహిళామతల్లులు చెప్పాలన్నారు. 45 సంవత్సరాలు దాటిన మహిళలకు 18,000 ఎక్కడ ? 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్ పథకం ఏ మూలకు పోయిందో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏనాడో చెప్పుకుంటూ పోతే ఆయన ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ప్రపంచ బ్యాంకులో ఉన్న నిధులు కూడా సరిపోవు ఏమో అంటూ ఎద్దేవా చేశారు.అధికారం చేపట్టిన సంవత్సరంలోనే ప్రజల విశ్వసనీయత కోల్పోయిన ఏకైక ప్రభుత్వం తెదేపా ప్రభుత్వం మాత్రమే అని ఆయన ఎద్దేవా చేశారు.ఇటువంటి ప్రభుత్వానికి తాము ఎందుకు ఓట్లు వేశామా అంటూ ప్రజలు బాధపడుతున్నట్లు ఆయన వివరించారు. ముందుగా వైయస్సార్ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసిల్దార్ మంజునాథరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో అవినీతి తారస్థాయికి చేరిందన్నారు. పేదలకు అందవలసిన రేషన్ నేరుగా గోడౌన్ల నుండే తెలుగు తమ్ముళ్లు అమ్ముకుంటున్నారని, దీనిపై దృష్టి సారించాలన్నారు. ఇసుక డంపింగ్ ఎక్కడ ఉండకూడదని కానీ తెలుగు తమ్ముళ్లు ప్రధాన రహదారి లోనే డంపింగ్ ఏర్పాటు చేసి 12 నుండి 1600 కు ఇసుక అమ్ముకుంటున్నారనీ ఆరోపించారు. వైయస్సార్సీపి శ్రేణులకు చెందిన భూములు అక్రమంగా ఆన్లైన్లో చేస్తున్నారని, వీటి పై దృష్టి సారించాలన్నారు. ఉపాధి లో 300 ఇస్తేనే మస్టర్లపై సంతకం చేస్తానంటూ ఒక అధికారి నగదు ఇస్తేనే సంతకాలు చేపడుతున్నారని, ఇటువంటి అధికారులు తమ పద్ధతులు మానుకోవాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో ఆధారాలతో సహా ఎండగడతానంటూ హెచ్చరించారు. మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలు చేసేది ఉందా లేదా చంద్రబాబు..?

**మొదటి పేజీ తరువాయి ....**

అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 4): కూటమి ప్రభుత్వము గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నిరసనగావెన్నుపోటు దినోత్సవం ను బుధవారం నిర్వహించారు. మార్కాపురం పట్టణంలో వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుఆధ్వర్యంలో పాత బస్టాండ్ లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా పాత బస్టాండ్, కోర్ట్‌సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరారు. సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో అశోక్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రకటించి,కేవలం ఒక పెన్షన్లు మాత్రమే అందించి మిగిలిన హామీలను మరిచిందన్నారు. సూపర్ సిక్స్ అమలు చేసేది ఉందా లేదా అని ప్రశ్నించారు. హామీలను అమలు చేసేందుకు, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో ఉన్న నిరసన ప్రభుత్వానికి వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షంషీర్ అలీ బేగ్, పొల్యూషన్ బోర్డ్ మాజీ సభ్యులు వెన్న హనుమాన్ రెడ్డి, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, నియోజవర్గ జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు కౌన్సిలర్లు, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు చెందిన పలువురు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో అన్నదానం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్4): నియోజకవర్గ వి హెచ్ పి ఎస్ నాయకులు బడిపాటి మరియదాసు పుట్టినరోజు సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని సన్ జో సేవాలయ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో బుధవారం నాడు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరూ మానసిక వికలాంగులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వి హెచ్ పి ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య నియోజకవర్గప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావువికలాంగుల నాయకులు తెప్పల. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జూన్ 4): మండలంలోని గంజి వారి పల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. బుధవారం మండలంలో జరిగిన కొక్కెర వారి వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, గంజి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దే




### - విలేకరుల సమావేశంలో తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్4): కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మల్లించడానికే వైసీపీ ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా అంటూ యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మండిపడ్డారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తొలి ఏడాదిలో 10 శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70% హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఐదేళ్లల్లో 85 శాతం హామీలకు జగన్ సర్కార్ ఎగనామం పెట్టిందన్నారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశాడు.బీసీలకు వెన్నుపోటు తోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యాజమాని అయ్యారన్నారు.కాంగ్రెస్ ని అడ్డం పెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడని, శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడన్నారు.మొదటి నెలలోనే రూ. 4 వేలు పింఛన్ పెంచి అమలు చేశాం, 16,347 పోస్టుల తో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని, దీపం -2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. యర్రగొండపాలెం నియోజక వర్గంలో 100 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించామని, భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ఎరిక్షన్ బాబు తెలిపారు.అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం మరోకటి లేదు సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడుఅని,అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి.. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని, జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి- సంక్షేమాన్ని అమలు చేస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా యోగా పోటీలు




అగ్ని న్యూస్,మార్కాపురం(జూన్ 4): యోగాంధ్ర మార్కాపురం మండల పరిషత్ పరిధిలోని కాంపిటీషన్స్ లో భాగంగా బుధవారం జరిగిన పోటీలలో ల 10 నుండి 18 సంవత్సరముల లోపు, 19 నుండి 35 సంవత్సరాల లోపు బాల బాలికలకు జరిగిన వివిధ గ్రామాల నుండి బాలబాలికలు హాజరయ్యారు. మార్కాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని భాగ్యవతి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.యోగ గురువు సిరిగిరి చలపతిరావు జడ్జీలు, పిడి పి ఈ టి , దరిమడుగు జడ్పీ బాలుర, బాలికల పాఠశాల టీచర్లు , యోగా గురువు వారి పర్యవేక్షణలో పోటీలు జరిగాయి.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అరాచక పాలన సాగించిన జగన్ కు, అభివృద్ధి, సంక్షేమం అంటే నచ్చదు



– మాజీ సీఎం జగన్ పై మండిపడ్డ గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్4): వెన్నుపోటు అంటే బాబాయిని గొడ్డలి పోటుతో చంపడమే కదా జగన్ అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాజీ సీఎం జగన్ ను ఎద్దేవా చేశారు. బుధవారం కొమరోలు మండలంలో పర్యటించిన అశోక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వెన్నుపోటు దినోత్సవం అంటూ వైసిపి నాయకులు రాద్ధాంతం చేయడం పై స్పందిస్తూ.. వెన్నుపోటు అంటే సొంత బాబాయిని గొడ్డలితో చంపడమేనా లేక తల్లిని ఇంటి నుంచి వెళ్లగొట్టడమేనా లేదా చెల్లికి ఇవ్వవలసిన ఆస్తిని ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడమేనా..ఇది కాదా వెన్నుపోటు అంటే జగన్ అంటూ అశోక్ రెడ్డి ప్రశ్నించారు.ఇటీవల గంజాయి మత్తులో పోలీసు అధికారుల పై చేయి చేసుకున్న గంజాయి మూకలను పరామర్శించిన జగన్ కు ప్రజాస్వామ్య విలువలు తెలియవని, అరాచక శక్తులకు అండగా నిలిచే జగన్ కు ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటే నచ్చదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పథంలో రాష్ట్రము దూసుకుపోతుంటే తన రాజకీయ లబ్ది కోసం వెన్నుపోటు దినోత్సవం అంటూ రాద్ధాంతం చేయడం తగదన్నారు. జగన్ తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని, రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఇప్పటికే గిద్దలూరు నియోజకవర్గంలో రూ. 45 కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలనా ప్రారంభమై నేటికీ ఏడాది పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటే,అది ఓర్వలేని జగన్ వెన్నుపోటు దినోత్సవం అంటూ రోడ్డెక్కటం తన పైశాచి కత్వానికి నిదర్శనం అన్నారు.

## ఘనంగా బి జె పి నేత పి వి పుట్టినరోజు వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్4): స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం కూటమి నాయకులు భాజపా ఇన్చార్జి పీవీ కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున, మొద్దు వెంకటరెడ్డి, జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్, నరసింహ, కాశీ రాంసింగ్,బీజేపీ నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి,పాదర్తి ఆంజనేయులు, మద్దెల లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## యడవల్లిలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవం



అగ్నిన్యూస్,రాచర్ల(జూన్4): మండలంలోని యడవల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను జూన్ 6వ తేదీ నుంచి ఘనంగా జరుగుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. 24 సంవత్సరాల తర్వాత ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా ఆరు రోజులపాటు నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ 6వ తేదీ నుంచి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. 6వ తేదీ శుక్రవారం ఉదయం అంకురార్పణ, ధ్వజరోహణ, సాయంత్రం కొణతాలతో స్వామివారి పిగ్రామోత్సవం, 7వ తేదీ శనివారం ఉదయం స్వామి వారి కళ్యాణం, గ్రామోత్సవం, రాత్రి , హనుమంత వాహన సేవ, రామావతారం, 8వ తేదీ ఆదివారం ఉదయం గ్రామోత్సవ.. మోహిని అవతారం, రాత్రి గరుడసేవ, శ్రీ మహా విష్ణు అలంకారం,9వ తేదీ సోమవారం.ఉదయం గ్రామోత్సవం.. మధ్యాహ్నం అలరాజు రాయబారం..సాయంత్రం రాచబలి..రాత్రి స్వామి వారి బ్రహ్మోత్సవం, 10 వతేదీ ఉదయం కంప బండి మహోత్సవం.. స్వామివారి బ్రహ్మోత్సవం.. సాయంత్రం.. కంపకల్లి మహోత్సవం జరుగుతాయని తెలిపారు. 11 బుధవారం ఉదయం అవబృధ స్నానం.. చక్రతీర్థం.. వసంతోత్సవం జరుగుతాయనీ, ఈ బ్రహ్మోత్సవాలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని.. రాచర్ల మండల ప్రజలతో పాటు గిద్దలూరు నియోజకవర్గం ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్డీఏ కూటమి కృషి



రూ. 94.10 లక్షల రూపాయలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్, కొమరోలు (జూన్ 4): ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం కొమరోలు పట్టణంలోని నరసింహస్వామి దేవాలయం సమీపంలో లక్ష లీటర్లకు పైగా నీటి సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి స్థానిక కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మంచినీటి ట్యాంక్ నిర్మాణం కోసం రూ. 94 లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కొమరోలు పట్టణంలో ప్రజల నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొమరోలు మండల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని అలానే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈ కిషోర్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, బిజ్జం రవీంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు బిజ్జాల తిరుమల రెడ్డి, షేక్ హసీనా, మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, స్థానిక అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్ డి ఏ పాలన



## – ఏడాది పాలనపై బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 4):రాష్ట్ర ప్రజల సంక్షేమం మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా ఎన్ డి ఏ పాలన కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్ పాలన కాలంలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు.జగన్ పాలన వలన ఎంతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి ఎంతో సమయం పడుతుందని,అయితే ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో పరిపాలనలో నూతన సంస్కరణలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన పశ్చిమ ప్రకాశానికి జీవనాధారమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో ఉందని ఆయన గుర్తు చేశారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 4 లక్షల 32 ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ తోపాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో 32 మండలాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన అన్నారు.గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తికాకుండానే జాతికి అంకితం చేసిఈ ప్రాంత ప్రజలను తీవ్ర మోసం చేశారని ఆయన విమర్శించారు.వెనుకబడిన పశ్చిమ ప్రాంత కేంద్రమైన మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా చేస్తామని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేరుస్తామని, అందంలో సందేహం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ల ను ఆధునీకరించేందుకు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా అమృత భారత్ పథకం కింద మార్కాపురం, గజ్జలకొండ, దొనకొండ, గిద్దలూరు తదితర రైల్వే స్టేషన్లో కోట్ల రూపాయలు నిధులతో ఆధునికీకరణ నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు.దొనకొండ ప్రాంతంలో ప్రభుత్వ భూములు వేల సంఖ్యలో ఉన్నాయని, కావున అక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.మోడీ గత 11 సంవత్సరాల పరిపాలన కాలంలో దేశంలో అనేక వినుత్న రీతిలో సంస్కరణలను తీసుకొచ్చారని దాని ఫలితంగా దేశ ఆర్థిక అభివృద్ధి గణనీయంగా పెరిగిపోయిందని అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ఆర్థిక వ్యవస్థ జపాన్ ను దాటి నాలుగవ స్థానం ఆక్రమించడం హర్షనీయమని అన్నారు.మోడీ పాలన అంతర్జాతీయ సమాజానికి నేడు మార్గదర్శకము అయిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు ఎన్డీఏ కూటమి పలు పథకాలను అమలు పరుస్తుందని అన్నారు .ప్రజలకు ఎన్ డి ఏ కూటమి వెన్నుపోటు అని వైసిపి పేర్కొనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ప్రజలకు అసలు సిసలైన వెన్నుపోటు పొడిచింది ఒక్క జగన్మోహన్రెడ్డి మాత్రమేనని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరిరామచంద్రా రెడ్డి అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు పి ఆంజనేయులు, పార్టీ నాయకులు మద్దెల లక్ష్మీదేవి, జీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి బాలినేని తో

## మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి భేటీ



అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 4): మాజీ మంత్రి,జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ని హైదరాబాదులోని తన నివాసంలో బుదవారం మార్కాపురం మాజీ ఏఎంసి చైర్మన్,రీడింగ్ రూమ్ ప్రధాన కార్యదర్శి,తెలుగుదేశం పార్టీ కీలక నాయకుడు గుంటక సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి,గుంటక సుబ్బారెడ్డి ఈ మధ్య కాలంలో జిల్లాలో జరుగుతున్న రాజకీయ అంశాల పైన, భవిష్యత్తులో జిల్లాలో చేపట్టబోయే కార్యక్రమాల పైన ఆసక్తికర చర్చ జరిగినట్టు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో అనేక చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వానికి, పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటూ సహాయ సహకారాలు అందించాలని గుంటక సుబ్బారెడ్డి ని బాలినేని శ్రీనివాసరెడ్డి కోరినట్టు ప్రాథమిక సమాచారం. ఈ కీలక భేటీలో మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి, జడ నాగేంద్ర, సినిమా ప్రొడ్యూసర్ ఆర్ వి క్రియేషన్స్ అధినేత రామిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు చెరువు కట్ట పనులకు సహకరించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్4): మండలం ఉప్పలపాడు చెరువు ఉప్పలపాడు గ్రామంలోని దొంగ చెల్మి వాగు చెరువును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమూల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కే ఎస్ పల్లె గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ సభ్యులు ప్రతాప రెడ్డి ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉప్పలపాడు గ్రామంలోని చెరువును పరిశీలించి కట్ట అభివృద్ధి పనులకు సప్లై ఛానల్ ప్రతిపాదనలు అతి త్వరగా తయారుచేసి తయారు చేయవలసిందిగా ఏ ఈ ఈ వెంకట్రాంరెడ్డి సుధాకర్ లను కోరారు. వారి వెంట గ్రామ పెద్దలు, ఆయకట్టు రైతులు, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్ పాల్గొనడం జరిగింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# మండలంలో నేడు వనం - మనం



అగ్ని న్యూస్,పెద్దారవీడు(జూన్ 4): యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో పెద్దారవీడు మండలం లోని కస్తూర్బ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రాంగాణం లో వనం మనం(కోటి మొక్కలు) కార్యక్రమంలో భాగంగా ఎన్ జి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నేటి ఉదయం జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి తెలిపారు పెద్దారవీడు మండలంలోని తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



అగ్నిన్యూస్,కొమరోలు(జూన్4): మండలంలోని ఓబులాపురం గ్రామంలో విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందాడు. చింతలపల్లి గ్రామానికి చెందిన పిట్టల నాగేశ్వర రావు (40) మృతి చెందాడు. మృతుడు ఓ శుభకార్యానికి డెకరేషన్ లైట్లు అమర్చేందుకు వచ్చి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.

# కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే వైసీపీ ధర్నాల డ్రామా




## - తెదేపా నేత కందుల రామిరెడ్డి

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్ 4):కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే వైసీపీ ధర్నాల డ్రామా ఆడుతోందని తెదేపా నేత కందుల రామిరెడ్డి అన్నారు.తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందనీ, గత ఐదేళ్లల్లో 20 శాతం హామీలను కూడా జగన్ సర్కార్ నెరవేర్చలేదనీ అన్నారు.కాంగ్రెస్ లో లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్ అని ఎద్దేవా చేసారు. మొదటి నెలలోనే రూ.4వేలు పింఛన్ పెంచి అమలు చేశామని,16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం మాట నిలబెట్టుకున్న ఘనత తెదేపా దే అన్నారు. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు.ముందుగా ఏడాది కూటమి పాలను హర్షిస్తూ మార్కాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి తేదేపా నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున, టిడిపి పట్టణ అధ్యక్షులు పటాన్ ఇబ్రహీం, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దూదేకుల మీరావలి, పఠాన్ ఖాన్, గులాం, బిజెపి పట్టణ అధ్యక్షులు పాదార్తి ఆంజనేయులు, ఆలంపల్లి శ్రీనివాసులు, డాక్టర్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# అసలు సిసలైన వెన్నుపోటు దారుడు జగనే

## - టీడీపీ సీనియర్ నేత డాక్టర్ మన్నే

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్4):ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర మాట్లాడుతూ మద్యపాన నిషేధంపై మాటతప్పి మడమతిప్పి విష పూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి వెన్నుపోటు పొడిచి,మెగా డిఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచి అన్న క్యాంటీన్లు రద్దుచేసి పేదలను కార్మికులను వెన్నుపోటు పొడిచిన పెద్ద వెన్నుపోటు దారుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70% హామీలను చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఇలాంటి ప్రభుత్వం మరొకటి లేదనీ అన్నారు కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్లించడానికి వెన్నుపోటు దినం అంటూ జగన్ ముఠా రోడ్లపైకి వచ్చారని అన్నారు. తొలి ఏడాదిలో 10 శాతం కూడా గత జగన్ ప్రభుత్వం అమలు చెయ్యలేదని, కల్లుగీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులను కేటాయింపు, 2025౼2026 బడ్జెట్ లో బీసీల కోసం అయితే 47 456 కోట్లు కేటాయించామనీ, అన్నా క్యాంటీన్లు రద్దు చేసింది వైసీపీ ప్రభుత్వం అయితే. 203 అన్నా క్యాంటీన్లు తెరిచి 21 దేవాలయాల్లో నిత్య అన్నదానాన్ని ప్రారంభించిన ఘనత ఒక కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టి 1200 కోట్లు ఖర్చు చేసి 20,000 కి మీ రోడ్లు బాగు చేసిన ఘనత మా కూటమి ప్రభుత్వానిదే. మళ్లీ వర్షాలు వచ్చిదెబ్బతిన్న రోడ్లను బాగా చేశాము. ఇది నిరంతర ప్రక్రియ. మొదటి నెలలోనే 4000 పింఛన్ పెంచి అమలు చేశాము. నెలకు 27 20 కోట్లు. వేడాదిలో 34 వేల కోట్లు. అది నారా చంద్రబాబునాయుడుకే చెల్లుబాటు. రైతులకు ధాన్యం బకాయిలు పెట్టిన 16 74 కోట్లు విడుదల చేశాము. మత్స్యకారులైతే ఉపాధి దెబ్బ తినకూడదని ఉద్దేశంతో 217 జీవోను రద్దు చేశాము. వారికి పథకం ద్వారా 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఇప్పటికీ 259 కోట్లు అందజేశాము. దీపం 2- కింద మూడు సిలిండర్లు ఉసీతంగా ఇస్తున్నాము ఇప్పటికి కోటి సిలిండర్లు ఇచ్చాము. ఈ పథకం కోసం ఏడాదికి 26 84 కోట్లు ఖర్చు చేశాము. సోలార్ విద్యుత్ పథకంలో అయితే బీసీలకు మూడు కిలోవాట్లకు గాను మొత్తం 98 వేల సబ్సిడీని అందిస్తున్నాము. అంటూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు. ప్రకాశం జిల్లా మాజీజడ్పీ వైస్ చైర్మన్. డాక్టర్ మన్నే రవీంద్ర తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# దరిమడుగు ఎస్సీ కాలనీని సందర్శించిన సబ్ కలెక్టర్



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్ 4): సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ బుధవారం దరిమడుగు ఎస్సీ కాలనీని సందర్శించారు. పాలెం లో ఉన్న డ్రైనేజ్ సమస్య నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల మధ్యలో కరెంట్ పోల్ ఉండడం గమనించి వెంటనే తొలగించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సబ్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో కమిషనర్ విస్తృత పర్యటన





అగ్ని న్యూస్,పొదిలి (జూన్ 4): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం పొదిలి కమిషనర్ నారాయణరెడ్డి, త్రాగు నీటి ఎద్దడి ఉన్న కాలనీలలో విస్తృతంగా పర్యటించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ కాలనీ ప్రజలకు అక్రమ కనెక్షన్స్ అన్ని రెగ్యులర్ చేయించు కోవాలని కోరారు. వైట్ రేషన్ కార్డు ఉండి 500 రూపాయల కంటే తక్కువ ఇంటి పన్ను ఉన్న వారు 200/ డిపాజిట్ చెల్లించాలని ఇంటి పన్ను 500 వందల కంటే ఎక్కువ ఉండి వైట్ రేషన్ కార్డు లేకపోతే 10500/రూపాయలు చెల్లించి ట్యాప్ కనెక్షన్ రెగ్యులరైజ్ చేయించు కోవాలని కోరారు. అలాగే ఇంటి పన్ను ఇంతవరకు చెల్లించని వారు వెంటనే ఇంటిపన్ను కుళాయి పన్ను చెల్లించాలని కోరారు. ముస్లిమ్ సోదరులకు ఎంతో పవిత్రమైన బక్రీదు పండుగను పురస్కరించుకొని ఈద్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# బలహీన పిల్లలకు అండగా ప్రభుత్వం

## - కలెక్టర్ తమీమ్ అన్సారియ





అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 4): క్షేత్ర స్థాయిలో ఉన్న బలహీన పిల్లల(వనరబుల్ చిల్డ్రెన్ ) కుటుంబ స్థితిగతులపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి వివరాలు సేకరించినట్లయితే, వారి అవసరాలను గుర్తించి ఆయా కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం మార్కాపురం మెప్మా కార్యాలయంలో బలహీన పిల్లల (వనరబుల్ చిల్డ్రెన్ ) కుటుంబ స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు రూపొందించిన యాప్ పై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏతమీమ్ అన్సారియ హాజరై మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఉన్న బలహీన పిల్లల (వనరబుల్ చిల్డ్రెన్ ) కుటుంబ స్థితిగతులపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి, వారి అవసరాలను గుర్తించి ఆయా కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ కింద రాచర్ల మండలాన్ని ఎంపిక చేసి బలహీన పిల్లల కుటుంబ స్థితిగతులపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయడం జరిగిందన్నారు. అందులో 360 మంది పిల్లలను గుర్తించినట్లు వివరించారు. అందులో కొందరు మూడు చక్రాల కుర్చీలు అవసరమని తెలపగా వారికి అందచేయడం జరిగిందన్నారు. ఇలా ఆయా కుటుంబాలకు అవసరమైన ఇల్లు మంజూరు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు మంజూరు, స్కూల్ లో చేర్పించడం తదితర అవసరాలను ప్రభుత్వ పరంగా తీర్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ యాప్ పై పూర్తీ స్థాయిలో అవగాహన కల్పించుకుని,బలహీన పిల్లల కుటుంబ స్థితిగతుల వివరాలను నమోదు చేసి ఆయా కుటుంబాలకు కావాల్సిన నిజమైన అవసరాలను యాప్లో పొందు పరచాలని జిల్లా కలెక్టర్, మహిళా పోలీసులకు, ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. ఈ అధ్యయన కార్యక్రమంలో ఐసిడిఎస్, విద్యా శాఖ, మెడికల్ సిబ్బందితో పాటు ఆయా ప్రాంతాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా మహిళా, శిశు సంరక్షణ అధికారిణి హేన సుజన్, డీసీపీవో దినేష్ కుమార్, బంగారు బాల్యం నోడల్ అధికారి గిరిధర్ శర్మ, సార్డ్స్ ప్రతినిధి సునీల్ ఐసిడీస్ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మార్కాపురం పట్టణంలోని 12వ వార్డులో గల సచివాలయంను సందర్శించి 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు జరుగుచున్న ఆధార్ సీడింగ్ ప్రక్రియను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరు చేసిన ఆదార్ కార్డును సంబంధిత కార్డుదారులకు అందచేసారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, మునిసిపల్ కమీషనర్ నారాయణ రావు, తహసిల్దార్ చిరంజీవి తదితరులు ఉన్నారు.



# వ్యవసాయ శాఖ మంత్రి అచెన్నాయుడును కలిసిన ఎమ్మెల్యేలు దామచర్ల, కందుల

అగ్నిన్యూస్,అమరావతి(జూన్4): రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కింజరపు అచ్చేం నాయుడు ను, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి లు కలిసి నియోజకవర్గ సమస్యల మీద చర్చించారు.




# శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తా

## : ఎస్ఐ

అగ్ని న్యూస్,కొనకనమిట్ల(జూన్ 4): మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణ కోసం మండలంలో ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తా అనిఅన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చిప్ప కూడు తప్పదు అని హెచ్చరించారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)